## కన్నీటి కానుక

(గత సంచిక తరువాయి)

గిర్రున వారం తిరిగిపోయింది. ఆరోజే నిర్మలపెళ్ళి. వివాహమండపం కళకళలాడుతూంది. పట్టుచీరె రెపరెపలు, అమ్మలక్కల నిసుర్లు, పిల్లల కేరింతలు; పెద్దవాళ్ళ కబుర్లు, సన్నాయి వాద్యాల మ్రోత, బ్రాహ్మణుల మంత్రాలు జోరుగా వినిపిస్తున్నాయి. తెల్లనిజరీ అంచుచీరె; అదేరంగు పట్టురవికె. మెరుస్తున్న నెక్లేస్, బారెడు పూలజడ పిరుదుల మీద ఊగుతుంటే; పచ్చని బొద్దు మొహంలోంచి చారెడేసి కాటుక కన్నులను సిగుతో క్రిందికివాల్చి పెళ్ళినడకనడిచి వస్తున్న నిర్మలనుచూచి నీరజ ముచ్చట పడింది. అలా ఎంతసేపో మైమరచి చూస్తూంది పోయింది. నీరజ నుదిటిలో హఠాత్తుగా ఓవిషాదరేఖ పొడసూపింది.

"తన కీజీవితంలో ఆభాగ్యం లేదు" మెడలోని పసుపు తాడునుచూచి అనుకుంది! మాంగల్యధారణ జరుగ బోతూంది. హెచ్చుస్థాయిలో వాయిద్యాలమ్రోత, మంత్రాలు వినిపిస్తున్నాయి. నిర్మల ప్రక్కన కూర్చున్న వరుని చూచి అదిరిపడింది నీరజ. తనభ్రమనేమో, అని కనులు నులుముకొని చూచింది. ఊహూ, కాదు. వాస్తవమే? ఎంత పచ్చిమోసకారి మధు తన్నువంచింది కాక తన నిమ్మినికూడ ఓ భగవాన్! ఏమిటీ మనుషుల తత్వాలు! మోసానికి అంతమే లేదా! ఇక తను తనబాబు. ఏంకావాలి? ఇలా ఎన్ని రోజులు నిస్సారంగా జీవించాలి? కుమిలికుమిలి లోన రోదించ సాగింది ఆవేదన. ఆవేశాలకు ఆగలేక అక్కడినుంచి త్వరగా బయటపడింది నీరజ, వివాహమయిన దగ్గరనుంచి 'తన ప్రాణసోదరి కోసరం నిరీక్షిస్తున్న నిర్మల కంటికి సోఫాలో పడుకున్న, బాబు కన్పించాడు. ఆమె మనసు ఎందుకో శంకించింది నీరజ యింటికి గబగబ నడిచి ఓరగా వేసిఉన్న తలుపులను త్రోసింది హాల్లో లేదు నీరజ త్వరగా బెడ్రూమ్లోకి నడిచింది. బెడ్పై నిశ్చింతగా దీర్ఘ నిద్ర పోతూంది నీరజ. శరీరమంతా పచ్చనిరంగు తేలింది. నిర్మల వాణికిపోయి భయంగా గట్టిగా కేకవేసి నీరజ భౌతిక దేహంమీదపడి విలపించింది. ఉద్ధృతంగా కుర్సిన వర్షం ఆగిన పిమ్మట ప్రశాంతతగా అయినట్టు నిర్మల అంతరంగుకూడ అలానే అయింది నీరజ ప్రక్కనే ఉన్న కవరందుకొని నీరజ మరణానికి కారణ మేమిటో ఉందనుకొనే చించి చదవ సాగింది.

సౌ॥ నిర్మలా!

కలకాలం సుమంగళిగా వర్ధిల్లు వుని ఇక్కడికివచ్చి నా భౌతిక దేహాన్ని చూచి అమితంగా రోదిస్తావని తెలుసు. కాని మార్గం లేదు. విధి విచిత్రమైనది ఒకనాడు నన్ను వరించిన ఆయనే నీ భర్తగా కన్పించారు. వారు నీ భర్త అయినందుకు నా కణుమాత్రం ద్వేషం లేదు నాదురదృష్టాన్ని, మాత్రమే నిందించు కున్నాను. ఇంతకాలము నే నెవరికోసరమయితే

కుమారి కోవెలకుంట్ల అరుణ

శిథిలమయిన నాహృదయ కవాటాలను తెరచి, ఆశతో ఎదురుచూస్తూ వచ్చానో ఆ ఆశయే అడియాసయై, విధి బలీయంగా నా కవాటాలను మూసి కూలద్రోసింది కూలిన యిళ్ళనయితే తేలికగా కట్టవచ్చునే కాని, కూలిన హృదయాలను సరిచేయటం మానవ మాత్రులకు తరం కాదు. మన అక్కచెల్లెండ్ర కిద్దరికి ఒకేవ్యక్తి పతిగా లభించాలని దైవ సంకల్ప మేమో?

నేను జీవించటంవల్ల వారికి మనశ్శాంతి లేకుండా చేస్తానేమో? అనే భయంతోనే వదిలి పోతున్నాను. నేను ఉంటే మీసుఖ సంసారంలో కలతలు రాకపోవు అయినా పగిలిన అద్దంలాంటి నాబ్రతుకు ఇంక ముక్కలు ముక్కలై ధూళిలో కలుస్తుందే కాని పూర్వంలా అందంగా కాదు కనుకనే శాశ్వత సెలవు.

నీ సహాయం నేను ఎన్ని జన్మలయినా జ్ఞప్తి కుంచుకుంటాను, ఆనాడు నన్ను చావనీయక పోయావే కాని చావు ఎన్నటి కయిన తథ్యమే. అందుకే ఎన్నో వింత విజ్ఞాన విషయాలు కనుక్కుంటున్నా ఈ చావునుగూర్చి తెలుసుకో లేక పోతున్నారు. ఈవిషయమే నన్ను ఆలోచింప చేసేది. అయినా అనవసర ప్రసక్తి ఎందుకు

బాబును పెంచి పెద్దవానిగా చేయటం మీ బాధ్యత. పాపపుణ్యా లెరుగని ఆ పసి వాడిని మీకు శాశ్వతంగా ఒప్పు చెప్పు తున్నాను. నా చావుకు ఎవరూ బాధ్యులుకారు,

మీ వివాహ శుభకానుగా నాబాబును మీ దంపతుల కిరువురికీ "కన్నీటి కానుకగా" చదివించి శాశ్వతంగా సెలవు తీసుకుంటున్నాను

నిర్మల విశాల నేత్రాలనుండి కన్నీరు రాలి సిరా అక్షరాలను చెరిపివేశాయి. ఎక్కడినుంచో మైక్లో "తీరెనుగా - నీవి గాని నీ సోదరి నేటితో నీ తీయని గాథ" పాట విషాదంగా వినిపించి నిర్మల మదిని కూడ విషాదాంతం చేసేసింది. —

## ప్రకటన

నర్సరావుపేట ఏ. ఎమ్ ఎమ్. కోర్టులో
ఎస్. సి 209/67

వాది—కందిమళ్ల బుచ్చిబాబు—

ప్రతివాద్లు—1 ములుకుట్ల ఆంజనేయులు
2. యీ గోపాలక్రిష్ణయ్య
3. యీ సుబ్బారాయుడు
4. యీ లక్ష్మినారాయణ
5 యీ సుబ్బమ్మ—

యీ నెంబరులోని వాది - ప్రతివాద్లు పైన ప్రాంశరినోటునుబటి దావా తెచ్చి దావా నోటీసులు చేయించగా 2 టు 4 ప్రతివాద్లు నోటీసులు తీసుకొనకుండా తప్పించుకొనుచున్నందున_ కోర్టువారు దావా సంగతి తెలియగలందులకు S.S. నోటీసు, పబ్లికేషన్కు అర్డరు వేసియున్నారు గనుక ఆక్షేపణ వున్నయెడల పైకోర్టులో 16_10_67 తేది పుదయం 4 గంటలకు హాజరు అయి మనవిచేసుకోవలెను. లేనిచో పైకోర్టువారి పరోక్షములో తీర్మానించబడును,

నల్లపాటి వెంకట్రామయ్య చౌదరిగారు
వాది తరపు వకీలు